1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన రచన

ఆనందరావు ఆలోచనలో మునిగిపోయాడు— చాలా సేపటినుంచి! కళ్ళుమూసుకుని వేలితో నుదురు రాసుకుంటూన్న అతనిలో చెప్పలేని వణుకు....!

ఇప్పుడిప్పుడే అభివృద్ధిలోకి వస్తున్న వ్యాపార వేత్త అతను. ఎరువుల వ్యాపారం. పది వేలతో ప్రారంభించి ఆరునెల్లలోనే రెండు లక్షలకు పైగా పెంచగలిగిన దక్షత కలవాడు.

# ఐవరీ

## వక్కలంక పద్మావతి

పదిరోజులుగా అతని మనసు బావుండలేదు. ఆఫీసు గదిలో కూర్చున్నంతసేపూ ఫోను వైపే చూడ్డం అతని అలవాటుగా మారింది ఈ పదిరోజుల నుంచి.

డబ్బు ఎంత జాగ్రత్తగా ఖర్చుచేస్తాడో, సమయాన్ని కూడా అంతే జాగ్రత్తగా వినియోగిస్తాడు ఆనందరావు.

"ట్రింగ్....ట్రింగ్" ఫోను మ్రోగింది టేబిల్ మీద.

ఒక్కసారిగా ఉలిక్కిపడి రిసీవర్ మీద చేయి వుంచాడు. ఎత్తి చెవిదగ్గర పెట్టుకోడానికి భయం.


వెన్నులోంచిపాకుతున్నవణుకు స్వేదబిందువుల రూపంలో వళ్ళంతా తడిసిపోయింది.

ఏం వినాల్సివస్తుందోనని జంకుతూనే రిసీవర్ క్రెడిల్ మీంచి తీసి "హలో" అన్నాడు.

అతని మనసంతా ఒకటే టెన్షన్. అవతలి వ్యక్తి ఎవరో.. ఏ విషయం గురించో తెలిసే వరకూ ఊపిరి బిగపట్టటం అలవాటుగా అయిపోయింది.

"ఆనందరావుగారేనా! నమస్కారం. నేను హనుమంతరెడ్డి నండీ" అవతలి కంఠం పలికింది.

రిలాక్స్! కొలెశంత రిలాక్సయ్యాయి ఆనందరావు ఐదు ప్రాణాలు. ఐదు నిముషాలు అతనితో మాట్లాడి ఫోను పెట్టేశాడు.




రెండు నిముషాలు గడిచాయో లేదో.... మళ్ళీ "ట్రింగ్.... ట్రింగ్" మని ఫోన్ శబ్దం.

అందాకా హాయిగా వున్న అతని మనసు మళ్ళీ మొద్దుబారిపోయింది. రిసీవర్ అందుకున్నాడు.

"హల్లో!....నెంబరేనా!" అవతలి కంఠం.

"యస్. ఆనందరావు స్పీకింగ్."

"ఏం చేశారు మేం చెప్పిన విషయం! మీ మేలుకోసమే అలా చేయమన్నాం. ఆ తర్వాత మీ యిష్టం. ఈ రోజుతో మీ గడువు ముగుస్తుంది. లేదా.... మేం చెప్పిన..కట్"- మధ్య మాటలు డిస్టర్బెన్సు వల్ల సరిగా వినిపించలేదు.

ఫోను డిస్కనెక్టు అయిన శబ్దం వినిపించి వణుకుతున్న చేత్తో ఫోను పెట్టేశాడు ఆనందరావు -దుర్భర సందిగ్ధత....

అరక్షణంలో అన్‌కాన్షస్ అయాడు అతను. అప్రయత్నంగా అతని చేయి బజర్ మీద పడింది.

* * *

అది అమెరికన్ హాస్పిటల్లో ఆరో నంబరు గది. స్పెషల్ రూం. ఫోమ్‌బెడ్ మీద అచేతనంగా పడివున్నాడు ఆనందరావు. బాటిల్లోంచి సిలైన్ ఒక్కో చుక్క ట్యూబ్‌లోంచి అతని శరీరంలోకి ఇంజక్టు చేయబడుతోంది. అతని కుడి మోచేతి క్రిందుగా రక్తనాళానికి గుచ్చిన నీడిల్ మీద ప్లాస్టర్ అంటించి వుంది.

ఆ చేయి మాటిమాటికీ కదపటానికి ఆనందరావు ప్రయత్నిస్తున్నాడు. ఆ చేతిని కదలకుండా మృదువుగా నొక్కిపట్టి వుంచాడు ఆనందరావు అసిస్టెంట్ "ఐవరీ". ఆ అవస్థలోకూడా అతని నోట్లోంచి అస్పష్టంగా "ఫోన్....ఫోన్" అని వినపడటం ఆశ్చర్యం కల్గించింది ప్రముఖ డాక్టర్ "కర్స్"కి.

ఆనందరావు తలపక్కగా అతని భార్య పార్వతి. ఐదేళ్ళ కూతురు వసంత కూర్చుని అర్థాంతరంగా ఆయన కెందుకిలా అయిందో అర్థంకాక. వచ్చే దుఃఖాన్ని ఆపుకోడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.

ఆ రోజు చాలా భారంగా గడిచింది అందరికీ!

* * *

మూడు రోజులబట్టి అదే అవస్థలో వున్నాడు ఆనందరావు. ఐవరీ డాక్టర్‌ని కలుసుకుని అడిగాడు. "సార్ మా బాస్ పరిస్థితి మీకు షాక్ కలిగించినందుకు క్షమించండి." అన్నాడు.

"నో!నో షాక్... అదే.ఏదో షాక్ న్యూస్ విని వుంటా



డాయన! అంతే. అంతే అయివుంటుంది" అన్నాడు డాక్టరు ఏదో క్రొత్త విషయాన్ని కనుగొన్నట్టు.

చిన్నగా నవ్వాడు ఐవరీ. "యురేకా! అని అరవండి డాక్టర్!" అన్నాడు.

అంతే! పెద్ద కేకపెట్టాడు హాస్పిటల్ అదిరిపోయేట్టు. పరుగెటుకొచ్చిన నర్సులంతా అవాక్కయి నిల్చుండిపోయారు. డాక్టర్‌ని చూస్తూ!

* * *

ఆ తర్వాత రోజు పోలీసు రిపోర్టు ఏదైనా ఇవ్వటం గురించి ఆలోచన చెప్పింది పార్వతి.

వారి కుటుంబానికి నౌకరు. అతిథి. ఆత్మీయుడు. సలహాదారుడు అన్నీ "ఐవరీ"నే! అందుకే ఆమె చెప్పిన విషయం బాగా ఆలోచించి అన్నాడు.

"పోలీసుల్తో పెట్టుకుంటే బాస్ హాస్పిటల్ నుంచి సెంట్రల్ జైలు కెళ్ళాల్సివస్తుంది మేడమ్! కాబట్టి వద్దు" అన్నాడు.

"అంటే! ఆయనేమైనా హత్యకేసుల్లాంటి వాటిలో ఇరుక్కున్నారంటావా!" భయపడుతూ అడిగిందామె.

"ఛాఛ ...మన బాస్ అలాంటివారు కాదు. మీరేం భయపడకండి. రెండు రోజుల్లో ఆ ఫోను ఎవరి దగ్గర్నుంచి వచ్చిందో. ఎందుకొచ్చిందో. వచ్చాక ఏమయిందో....అన్నీ కూపీ లాగేస్తా చూడండి. అతని మాటలు పూర్తి కాకుండానే విసురుగా వచ్చి నుదుటినిబలంగా తాకిన సిమ్లా యాపిల్ వంక చూశాడు.

బొప్పి తడుముకుంటూ ఆపిల్ విసిరిన వసంత వంక చూసి సన్నగా నవ్వాడు.

* * *

ఆనందరావు ఆఫీసులో పడిపోయిన రోజు బజర్ వినిపించి లోపలికి పరుగెత్తుకొచ్చిన ప్రక్క ఆఫీసు బాయ్‌ని ప్రశ్నించాడు ఆ ఔత్సాహిక అపరాధ పరిశోధకుడు "ఐవరీ"

"పక్క ఆఫీసులోంచి నువ్వెందుకు పరుగెట్టుకొచ్చావ్! ఆ ఫోను చేసింది నువ్వే కదూ! ఏదో బెదిరించి. ఎలాగో ఆయన్ని భయపెట్టి ఆ సమయంలో ఆయనెలా వున్నారో చూద్దామని వచ్చావు. ఔనా!" సీరియస్‌గా అడిగాడు.

"లేదాసార్. వారి ఆఫీసు ప్యూన్ బాత్‌రూంలో కెళ్తూ కాస్త చూస్తుండమని నాకు చెప్పివెళ్ళాడు."

"అంతగా బజర్ వినిపిస్తున్నా కూడా అతనెందుకు రాలేదు మరి" గుర్రుమంటూ అడిగాడు "ఐవరీ."

"ఎలా వస్తాడు సార్. అతనితోపాటు పనిపిల్ల మణి కూడా వెళ్ళింది మరి" అన్నాడు పళ్ళికిలిస్తూ.

* * *

ఆనందరావు ఆరు రోజుల నుంచి అదే పొజిషన్‌లో వున్నాడు పాలిపోయిన ముఖంతో "ఫోను....ఫోను" అంటూ వణికే పెదవులు బిగపట్టిన విషయమేదో చెప్పడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నట్టుగా వున్నాయి. రెండు చేతులకి గ్లూకోజ్ డ్రిప్స్. ఇంకా డాక్టర్ల ట్రీట్‌మెంట్ వల్ల ఆగిపోకుండా ఎగిసిపడుతున్న గుండె. చూసేవారికి జాలి కలిగించేలా వుంది అతని పరిస్థితి.

ఇక్కడ ఆఫీసులో....మిస్టర్ 'ఐవరీ' తన బాస్ సీట్లో కూర్చుని. అతని ఆఫీసు ఫైల్సు విడివిడిగా చూడసాగాడు.

ఒక్కో ఫైలు చూసి పక్కన పెడుతున్నాడు. అన్నీ అయిపోయాయి. ఇంకా....ఆ గదిలో....అన్ని ప్రక్కలా వెదికాడు.

# సాహితీ క్విజ్

1. "శృంగార శాకుంతలము" రచించిన పిల్లలమర్రి పినవీరభద్రకవి-ఏ కవి సమకాలికుడు?
2. భోగినీ దండకము - వ్రాసిన "సహజ పండితుడు"?
3. "మృచ్ఛకటికము" అనే నాటకంలో వేశ్యపాత్ర పేరు?
4. వచన కవిత్వంలో వెలువడిన "తెలంగాణ" వ్రాసినది?
5. అముద్ర తన ఛందస్సులచేత అందంగా దాకిరీ చేయించుకోగలడు-అన్న ప్రముఖ కవి?
6. "పాండవ అశ్వమేధము" అనే పౌరాణిక నాటకం వ్రాసిన జంటకవులు?
7. విప్రనారాయణ-నాటకం వ్రాసిన ఆంధ్రా షేక్స్పియర్?
8. పేకమేడలు-అనే సాంఘిక ప్రయోజనం వున్న నవల వ్రాసినది?
9. రెండు దశాబ్దాలుగా ప్రమదావనం నిర్వహిస్తున్న ప్రముఖ రచయిత్రి?
10. "అతడు-ఆమె" అనే ప్రఖ్యాత నవలా రచయిత?

—ఎం. డి. సౌజన్య

**సమాధానాలు**

1. శ్రీనాథుడు
2. పోతన
3. వసంతసేన
4. కుందుర్తి
5. శ్రీశ్రీ
6. తిరుపతివెంకట కవులు
7. పానుగంటి
8. రంగనాయకమ్మ
9. మాలతీచందూర్
10. ఉప్పలక్ష్మణరావు

ఏమీ కన్పించలేదు.

ఇంతలో చటుక్కున ఓ అయిడియా మెరిసింది. విసురుగా కార్పెట్ లాగి చుట్టచేశాడు పక్కకి. లాభం లేదు. ఏం కన్పించలేదు. తను అనుకున్నది.

అంతలో ఒక ఆగంతకుడు వచ్చి గుమ్మంలో నిలబడ్డాడు. ఇక్కడ హాస్పిటల్లో ఆనందరావు భార్య భర్తని చూడ్డానికి వచ్చిన బంధువుల దగ్గర శోకాలు తీస్తుంది.

"అజాత శత్రువులాటి ఆయన్ని ఎవరో ఏదో చేశారు. దేవుడోయ్! వాళ్ళ చేతులు పడిపోనూ! ఆళ్ళకి పెద్ద ఖర్మపెట్టా" అంటూ గట్టిగా ఏడుస్తుంది.

పాప వసంత మౌనంగా అందర్నీ చూస్తూ దేవుడి దగ్గర కెళ్ళి నిలబడి దణ్ణంపెట్టి అంది-

"స్వామీ! నిజంగా నువ్వే వుంటే మానాన్నని ఏదో చేసిన వాళ్ళని ఇప్పుడే ఇక్కడే బయటపెట్టు" అంది తను చూసిన దైవభక్తి—మంత్రశక్తి సినిమా గుర్తుతెచ్చుకుంటూ!


"ఆమ్మో. ఓరి దేవుడో. చచ్చాన్రో" అంటూ కేకలు విన్పించాయి హాల్లోంచి.

సంతోషంతో అటుకేసి వెళ్ళింది వసంత దేవుడి మహిమ తల్చుకుంటూ!

అరటి తొక్క మీద కాలేసి జారిన బామ్మగారు ఇంకా అలానే అరుస్తూంది.

వసంత పెదవులు విచ్చుకున్నాయి.

* * *



ఆఫీసులోకి అడుగుపెట్టిన ఆ ఆగంతకుణ్ణి చూసి "ఎవరు నువ్వు" అన్నాడు గంభీరంగా ఐవరీ.

"టెలిఫోన్ లైన్‌మాన్నండీ" అన్నాడతను.

"నీ ఐడెంటిటీ కార్డు చూపిస్తే. నీకు కాఫీ ఇప్పిస్తా!" అన్నాడు ఐవరీ

అతను బిక్కమొహం పెట్టి. "ఆ కార్డు మా ఆఫీసర్లకే చూపెట్టం అడిగినా కూడా! మీరెక్కడో పిచ్చివాళ్ళలా వున్నారే!" అంటూ జేబులోంచి కార్డు తీసి చూపించాడు.

అప్పుడు గుర్తుకొచ్చింది అతనికి ఫోను చెడిపోయిందని. 'బైటికివెళ్ళి ఎక్స్చేంజ్‌కి ఫోన్ చేసింది' తనేనా! అనుకున్నాడు.

"మీ ఫోనుకి బేటరీ కూడా లేదా్సర్! సైలెంటయింది. పీకేనుంటారు" అన్నాడు. ఫోను పరీక్షిస్తూ!

"ఎందుకు" అన్నాడు ఐవరీ భృకుటి ముడిచి.

"వెళ్ళి అక్కడ అడుక్కోండి. ఇదిగో మీ టేబిల్ మీద ఐదు రూపాయలున్నాయి. నేను తీసుకెళ్తున్నా కాఫీ తాగడానికి" ఐవరీ తేరుకునే సరికే అతను వెళ్ళిపోయాడు.

ఐవరీ లేచి ఆనందరావు సీక్రెట్ షెల్ఫ్ ఓపెన్ చేశాడు. ఆ షెల్ఫ్ తాళం కాస్ ఆనందరావు దగ్గర మాత్రమే వుంటుంది. రాత్రి హాస్పిటల్లో అతనిబట్టలు మారుస్తూ ఆ తాళం తనుసీక్రెట్‌గా దాచేసుకున్నాడు—దాని ద్వారా ఏదైనా క్లూ దొరకవచ్చుని!

అందులో ఒకే ఒక ఫైలు వుంది. జాగ్రత్తగా పరిశీలించి చూశాడు. అన్నీ ఏవేవో కాగితాలు. పైన వుంచిన కాగితం కేసి ఒకసారి తేరిపార చూశాడు.

తక్కున ఆగిపోయింది అతని చూపు. ఎర్ర గీతలు మార్కు చేసిన చోట.

దాని మీదున్న పోస్టల్ ముద్రని బట్టి అది వచ్చి సరిగ్గా ఇరవై మూడు రోజులైంది. మనసులోనే చదువుకున్నాడు. అతని కళ్ళు చురుగ్గా పనిచేశాయి.

బుర్ర వేగంగా పరుగెట్టింది ఆలోచనలతో!

ఆ కాగితం ఫైల్లోంచి వేరు చేసి. ఆ గదిలోంచి బైట పడ్డాడు ఐవరీ.

ఆటో పిల్చి అడ్రసు చెప్పి పోనివ్వమన్నాడు.

ఆటో డ్రైవర్ ఐవరీని పిచ్చివాణ్ణి చూసినట్టు చూశాడు. "సార్! మీ మొహం చూస్తే జాలేస్తుంది. ఆటోలో తీసికెళ్ళి దింపితే అద్రూపాయలవుతుంది. అదిగో ఆ సందు మొదట్లోని బిల్డింగ్‌లో రెండో అంతస్థులోనే మీరు చెప్పిన ఆఫీసు అడ్రసు! ఒక రూపాయిచ్చి హాయిగా నడిచి వెళ్ళండి" అన్నాడు.

* * * *

ఎనిమిదవ రోజు సాయంత్రం వరకూ "ఐవరీ" కనిపించలేదెవరికీ పార్వతి. పాప కూడా అతను ఆ ఆపద సమయంలో తమని అలా వదిలేసి వెళ్ళిపోయాడని చాలా బాధపడి అతణ్ణి శాపనార్థాలు పెట్టారు.

ఆనందరావు పరిస్థితిలో మార్పులేదు.

సరిగ్గా అదే సమయంలో డాక్టర్ రూంలో టేబిల్ మీద ఫోను మ్రోగింది.


"యస్. స్పీకింగ్" అన్నాడు డాక్టరు అవతల వారడిగిన ప్రశ్నకు.

"నేనండీ. నన్ను గుర్తుపట్టారా?" అవతలి కంఠం.

"ఆఁ ..."ఐవరీ"వి కదూ!"

"ఎలా కనుక్కున్నారు?"

"నా పేషెంటు తాలూకు బిల్లు కట్టాల్సింది నువ్వేనని పార్వతిగారు చెప్పారు మొన్న. అందుకే నువ్వే కళ్ళల్లో



## రొట్టి ముక్క

నేను దక్షిణాది నుంచి వొచ్చాను
గోధుం పిండి నా చెమటతో కలిపి తొక్కి
ఆఫ్రికన్ సూర్యుడి కొలిమిలో వేడ్చి
నేను నీ కోసమే నువ్వెళ్ళే కారు దారిలో
దిగాలుబడి నిల్చుని నత్యంత త్వరిత కార్వేగానికి
నా పేద పుసి కళ్ళ ఆకల్తో పిలుపుదావని.

కాను
దయుంచి అల్లామీద
కాను అల్లాజీ

కొన్నా నా కొడకా
ఇంత పెద్ద రొట్టి
నా రెండు వక్షోజాలు నీ కర్కశ హస్తాల్తో

పాశవికంగా నొక్కినంత పెద్ద రొట్టి
నీ బ్రెక్ ఫాస్ట్ బల్ల పర్చుకున్నంత వెడల్పు
నీ ఇంటిల్లిపాదీ నా పేరు చెప్పుకొని
కడుపు నిండించుకొని పొట్ట ఉబ్బరించినంత ఒట్టు

నేను దక్షిణాది నుండి వొచ్చాను
ఒక్క తేగాస్ నుండే ఏమిటి
ఎక్కడెక్కడినుంచో వస్తావు నాలాటి వాళ్ళం
అక్కడ బతకలేక
ఇక్కడా
ఎక్కడా బతకలేక

కొన్నా నా తండ్రీ నన్నయినా కొను

—'మో'

వుంటున్నావెప్పుడూ. ఇంతకీ ఏమిటి విశేషం?"

"ఏం లేదు మీకు ఒక షాకింగ్ న్యూస్."

"ఏమిటి. నా డిగ్రీ బోగస్‌దని ఎవరేనా చెప్పంటారు?"

"అబ్బే అదేం కాదు. వర్రీ కాకండి. మా ఆనందరావు గార్ని రేపే డిశ్చార్జి చేస్తున్నారు మీరు."

"ఆ! అదేం?"

"అదంతే! ఆయన ఈ సాయంత్రం నాలుగు గంటల అయిదు నిముషాలకు తనంతతానే బెడ్ మీంచి దిగి స్వయంగా నడిచి బైటికి వచ్చేస్తారు హాస్పిటల్‌లోంచి. బిల్లు నేనే పే చేస్తాలెండి."

ఫోన్ డిస్‌కనెక్ట్ అయింది.

* * *

"డాక్టర్! ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉన్నాయా!" ఐవరీ అడిగాడు.

"యస్" అన్నాడు డాక్టరు.

శ్రీ విజయలక్ష్మి వారి వెరైటీ నవలలు!
జూలై 10 విడుదలైనవి
ఆర్. సంధ్యాదేవి
అపరంజి దీపం రు 25.00
లల్లాదేవి
అర్చన రు 14.00
యర్లగడ్డ సరోజినిదేవి
మంచిముత్యాలు రు 20.00
గిరిజశ్రీ భగవాన్
మార్చండిరా! ఈ వ్యవస్థని మార్చండి! రు 16.00
సింహప్రసాద్
విషవలయం రు 14.00
మీరు చదివారా? మా గతనెల విడుదలలు!
కొవ్వలి సాంబశివరావు అనురాగ చంద్రికలు రు 15-00
గిరిజశ్రీ భగవాన్ * రుద్రుడే దిగివస్తే రు 15-00
వసుంధర * వరాలిచ్చే దేవుళ్లు రు 10-00
యస్. భారతీదేవి * ఇంద్రధనుస్సు రు 14-00
శ్రీ విజయలక్ష్మి పబ్లికేషన్స్
ఏలూరురోడ్, OPP: రహిమాన్‌పార్క్ విజయవాడ-2.

"బాలల్లారా! బాలల్లారా!
భలే షూ! ఇది జనతా షూ!"



మన్నికలో
ఎన్నికలో
నమ్మదగిన
షూస్ కు...
జనత షూ కంపెని
H.O. హనుమాన్‌పేట, విజయవాడ-3. Ph: 62832.
అన్నిబ్రాంచీల సౌజన్యంతో.

పార్వతి, పాప గదిలో ఒక మూల నిలబడ్డారు ఆసక్తిగా ఇదంతా చూస్తూ! డాక్టరు, నర్సులూ అందరూ తలోమూలా కనిపించకుండా నిలబడ్డారు.

ఆ రూం అరగంట క్రితం ఎలా వుందో అలా లేదు. అది ప్రస్తుతం ఆనందరావు ఆఫీసు రూంగా మేకప్ చేయబడింది. అపస్మారక స్థితిలో వున్న ఆనందరావుని మెల్లిగా కాళ్ళు చేతులు పట్టుకుని ఎత్తుకొచ్చి రివాల్వింగ్ చైర్‌లో కూర్చోబెట్టారు.

ప్రక్క గదిలోకి వెళ్ళాడు ఐవరీ!

అందరి కళ్ళల్లోనూ టెన్షన్.

"ట్రింగ్.... ట్రింగ్" టేబిల్ మీద ఫోను మ్రోగింది.

ఆనందరావు ముఖకవళికలు మారుతున్నాయి. క్షణక్షణానికి నొసలు ముడిపడ్డాయి. కళ్ళు విప్పారాయి.

ఫోన్ ఇంకా మోగుతూనే వుంది.

బలవంతంగా శక్తి కూడదీసుకుని రిసీవర్ తీసుకుని చెవి దగ్గర పెట్టుకున్నాడు.

"హలో" అన్నాడు చాలా నీరసంగా.

"సార్! ఆనందరావుగారేనా! మేం టెలిఫోన్ డిపార్టుమెంటండీ! సారీ, వెరీ సారీ సర్. మీరు క్షమించాలి. మీ ఫోను బిల్లు ఇంతకుముందు పంపినట్టు ఏభై వేలు కాదండీ! ఫోన్‌లో లాస్ట్ డేట్ అంటూ మిమ్మల్ని డబ్బు ముందు కట్టిస్తేగానీ ఫోను వుంచమని చెప్పాం సార్. తర్వాత మీ అసిస్టెంట్ ఐవరీగారట. మొన్న వచ్చి లెక్కలన్నీ బయటకు తీయించి, రీడింగ్స్ వెరిఫై చేయించి జరిగిన పొరపాటు సరి చేయించార్లెండి మీ ఫోనుబిల్లు ఐదువందలు మాత్రమే. కట్టేయించండి. నమస్తే" అంది అవతలి కంఠం.

"ఓకే ...ఓకే. ఇకనుంచి చూసుకుని బిల్లులు పంపండి. లేకపోతే మీ డిపార్టుమెంట్ మీద ఆరోగ్యనష్టం దావా వేయాల్సి వుంటుంది. ఆ(...." అంటూ ఫోన్ పెట్టేశాడు.

అప్పటివరకూ కల్లోలం సృష్టించి అలసి స్థిమితపడ్డ సాగరంలా వున్నాడు ఆనందరావు.

కొద్ది క్షణాలు గడిచాయి.

ఉన్నట్టుండి "ఐలాపురం వరదరీటా ఇలా రావయ్యా" అంటూ అరిచాడు.

సంతోషం అధికమైనప్పుడు తన అసిస్టెంట్‌ని పూర్తి పేరుతో పిలవటం అతని సరదా!

తలెత్తి చుట్టూ చూశాడు. పాప, డాక్టరు, పార్వతి, నర్సులు, ఐవరీ అందరూ చుట్టూ నిలబడున్నారు.

"వ్హాట్ మీరంతా ఇలా ఆఫీసుకి వచ్చేశారేమిటి?"

"ఇవేళ మీ పుట్టినరోజు సార్" అన్నాడు ఐవరీ నవ్వుతూ. అందరూ శృతి కలిపారు అతని నవ్వుకి.


డాక్టరు ఐవరీని ఇవతలికి పిలిచి "బిల్లు" అన్నాడు.

"మీరు అయిదువందలకన్నా ఎక్కువ బిల్లు రాయకండి. అంతకన్నా ఎక్కువ పొరపాటున పడినా ఆయన్ని మళ్ళీ బెడ్డెక్కించాలి మరి" అన్నాడు.

"అలాగే చేద్దాం కానీ! నీ పేరు చివర ఆ రీటా ఏమిటోయ్?" అన్నాడు నవ్వుతూ.

"వరదరాజా బదులు చివర్లో మా ఆవిడ రీటా పేరు తగిలించుకున్నాను. అదో పిచ్చి" అన్నాడు ఐవరీ మెలికలు తిరుగుతూ.

అప్పుడు టైం సరిగ్గా అయిదు గంటల అయిదు నిమిషాలైంది. ●




నాణ్యతకు మరోపేరు
నాగార్జున సిమెంట్
మార్కెటింగ్ డివిజన్
1-1-298/2/A/1 అశోక్‌నగర్ హైదరాబాద్-500 020 ☎ 61006